వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 04 మార్చి 2023

గుప్త నిధుల కోసం విఫల ప్రయత్నం

ఖాజీపేట, మార్చి 3 ప్రభాతవార్త :

కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుష్పగిరి దేవస్థానం సమీపంలో ని కొండపైగల పాత శివాలయంలో గుప్త నిధుల కోసం ముఠా వేట కొనసాగిస్తున్నారు గత కొద్ది కాలంగా పాత శివాలయంలో గుప్త నిధుల కోసం చుట్టు పక్కల ప్రాంతంలో త్రవ్వని ప్రదేశం లేదు ఇప్పుడు మరోసారి రెండు అడుగులు ముందుకేసి ఏకంగా 20 అడుగుల లోపలికి సొరంగం తవ్వి అక్కడ వెలుతురు సరిగా లేకపోవడంతో జనరేటర్ల సహాయంతో వెలుతురు సృష్టించుకుని రాత్రి సమయాలలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అంతేకాకుండా గత నాలుగు ఐదు నెలల నుంచి వజ్రాల కోసం కొండ చుట్టూ విశ్వప్రయత్నాలు చేస్తున్న ముఠా సభ్యులకు, స్థానికుల అండదండలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. స్థానిక పోలీసుల రంగ ప్రవేశంతో ముఠా సభ్యులు పారిపోగా మూడు బైకులను ఖాజీపేట పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మోసపోయాం.... మా డబ్బులు ఇప్పించండి కలెక్టర్ సారూ.....

-కలెక్టర్ ముందు మొరపెట్టుకున్న విఆర్ఏ బాధితులు

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

ఇంటి పట్టాలు ఇప్పిస్తానంటూ మాయమాటలు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడిన విఆర్ఏ కోలా రమణ వద్ద నుంచి తమ సొమ్మును ఇప్పించి న్యాయం చేయాలని జిల్ల కలెక్టర్ ముందు బాధితులు వాపోయారు. శుక్రవారం గాలివీడు టౌన్ శెట్టివారిపల్లికు చెందిన బాధితులు కలెక్టర్ కార్యాలయంలో గిరీష పిఎస్‌ను కలిసి విఆర్ఏ ఆక్రమ వసూళ్లపై ఏకరువు పెట్టారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్మును ఇళ్ల స్థలాలు పేరుతో ఎరవేసి లక్షల రూపాయలు అక్రమంగా వసూళ్లు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సదరు విఆర్ఏను విధులన ఉంచి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. వెంటనే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గాలివీడు తహశీల్దార్‌ను ఆదేశించారు. ఈ విషయంపై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు బాదితుల పక్షాన కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి న్యాయం జరిగే వారకు బాధితుల పక్షాన అండగా ఉంటామని స్పష్టం చేశారు.

పోలికొండల అక్రమాలపై కలెక్టర్‌ను పక్కదోవ పట్టించారా?

సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశం - రహస్యంగా అసిస్టెంట్ డైరెక్టర్ విచారణ

కేంద్రీయ విద్యాలయం కోసం పరిశీలనలో పోలి స్థలం

రాజంపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త

పోలి కొండల్లో అసలేమి జరిగింది... జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పోలి కొండలను సందర్శించడానికి ముందు స్థానిక అధికారులు ఏమి నివేదిక పంపారు? కలెక్టర్ పరిశీలన తర్వాత ఏమి నివేదిక పంపారు? ఆర్‌డిఒ, తహశీల్దారులకు షోకాజ్ నోటీసులు జారీ అయిన తర్వాత ఎలాంటి నివేదిక పంపారు? ఈ నివేదికలను కలెక్టర్ నమ్మలేదా? ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా పోలి కొండలను పిండిచేసి ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల్లో లేఅవుట్ వేసిన పోలికొండల వ్యవహారంలో జిల్లా కలెక్టర్ గిరీషాను కిందిస్థాయి అధికారులు తప్పుదోవ పట్టించారా? స్థానిక అధికారుల ప్రమేయం లేకుండానే కలెక్టర్ రహస్య విచారణ చేయిస్తుండడాన్ని పరిశీలిస్తే పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే పోలి కొండల అక్రమాలపై జిల్లా కలెక్టర్ గిరీషా శుక్రవారం సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ వచ్చారు. గురువారం ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ వచ్చారు. వరప్రసాద్ గుట్టుచప్పుడు కాకుండా పోలికొండలకు వెళ్లారు. అక్కడ లేఅవుట్ వేసిన ప్రాంతం పోలిచెరువు కట్టపక్కనే ఏర్పాటు చేసిన రహదారి, పోలి సచివాలయం పక్కన చదును

పోలికొండల్లో అక్రమాలు జరిగిన ప్రదేశం

చేసిన స్థలం, పరిసర స్థలాలను పరిశీలించారు. ఈ సమాచారం బయటకు పొక్కలేదు. అయితే ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ పోలికొండల వద్దకు వెళ్లిన వెంటనే స్థానిక నేత, మార్కెట్‌కమిటి చైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి, సర్వే ఇన్‌స్పెక్టర్‌ను ఎందుకు వచ్చారని ప్రశ్నించినట్లు తెలిసింది. వెంటనే అక్కడి నుంచి తహశీల్దారుకు కూడా ఫోన్‌చేసి ఇన్‌స్పెక్టర్ వచ్చిన విషయాన్ని తెలియజేసినట్లు సమాచారం. అనంతరం కార్యాలయానికి చేరుకొని తహశీల్దారుతో చర్చించినట్లు తెలిసింది. అసలు ఏమి జరుగుతుందని సుబ్బారెడ్డి ప్రశ్నించినట్లు తెలిసింది. తనకు కూడా ఇప్పుడే తెలిసిందని తహశిల్దారు సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో మరలా ఎడి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు సబ్‌కలెక్టర్ పర్హాన్ అహ్మద్‌ఖాన్ బ ఆధ్యతలు స్వీకరించిన తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు పోలికొండల ప్రాంతాలను పరిశీలించారు. కలెక్టర్‌కు ప్రాథమిక నివేదిక పంపినట్లు కూడా సమాచారం. అంతకుముందు కూడా కేంద్రియ విద్యాలయం నిర్మాణానికి ప్రస్తుతం అక్రమాలు జరిగినట్లు భావిస్తున్న భూముల పక్కనే కొన్ని సర్వేనంబర్లను కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఎడి, ఇన్‌స్పెక్టర్ వచ్చి ప్రత్యేకంగా సర్వే చేసినట్లు తెలుస్తోంది. పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చినట్లు తహశిల్దారుకు స్పష్టం చేశారని తెలిసింది. ఈ వ్యవహారం రెవెన్యూ వర్గాల్లో చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తోంది. నేడో రేపో పోలికొండల్లో ప్రభుత్వ భూములు, ఆక్రమణ, అందుబాటులో ఉన్న భూములు రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా పేర్లు ఎక్కించడం తదితర వివరాలతో సర్వేవిభాగం ఎడి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

-వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

-డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రతా కమిటీతో ప్రమాదాలు నివారణపై వివిధ శాఖల అధికారులుతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసి ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాలు మూలంగా ఎవరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రోడ్డు ప్రమాదాలు నివారణపై అధికారులు ప్రతే్యక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలు బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సీ్పడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియ స్టిక్కర్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. అత్యధిక ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. బస్సులు, లారీలు, ఇతర వాహనాలులో అధిక లోడుతో రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవలసిం దిగా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పెద్దవాహ నాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు ఇతర వాహనాలుకు వెనుక వైపు రేడియ స్టిక్కర్లు తప్పనిసరిగా

ఉండాలని, ఇందుకు సంబందించి పోలీస్ రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమా దాలు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గుడ్ సమారిటన్ బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ :

రోడ్డు ప్రమాదం గురించి సమాచారి ఫోన్ ద్వారా పోలీస్‌లకు లేదా అత్యవసర సర్వీస్‌లకు తెలియజేసిన...! రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని గుర్తించి వెంటనే ఒక గంటలోపు హాస్పిటల్ నందు చేర్పించిన... గుడ్ సమారిటన్‌లకు నగదు 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఇందుకు సంబందించిన పోస్టర్లు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ అధికారిని శాంత కుమారి, ఆర్టిసి, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖాధికారులు, తదితరులు

నాగుల చెరువు ఆక్రమణపై అధికారుల సమావేశం

రెవిన్యూ, నీటి పారుదల అధికారులు సమావేశం

నివేదికలు తయారుచేయనున్న అధికారులు

'వార్త' కు స్పందన

బద్వేలు, మార్చి 03 ప్రభాతవార్త :

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు ఆక్రమణపై శుక్రవారం రెవిన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమయ్యారు. ఆర్డీవో వెంకట రమణ ఆధ్వర్యంలో అధికారులు సమావేశమై నివేదికలు తయారుచేయనున్నట్లు పేర్కొన్నారు. వార్త దినపత్రికలో "నాగుల చెరువు ఆక్రమణపై స్పందించని అధికారులు" అనే శీర్షిక ప్రచురితం కావడంతో వెనువెంటనే ఇరు శాఖల అధికారులతో సమావేశమై నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. మొదటగా నాగుల చెరువు హద్దులు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడుతున్నారు. కోర్టు ఉత్తర్వులతో పాటు ముఖ్యమంత్రి పేచీ నుండి కూడా నాగుల చెరువు ఆక్రమణపై ఆదేశాలు ఉన్న నేపథ్యంలో ఇన్ని రోజులు మౌనంగా ఉన్న అధికారులు నేడు కదం తొక్కారు. అయితే ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన నీటి పారుదల శాఖ అధికారులే ఇంత కాలం నిర్లక్ష్యంగా ఉండడం వల్లే నేడు నాగుల చెరువు పూర్తిగా కబ్జాకు గురైందని పలువురు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ శాఖ సిబ్బంది కూడా కబ్జాలు జరుగుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం వల్లనే కబ్జాలు పూర్తిగా పెరిగిపోయాయి. లక్షల రూపాయలు విలువైన నాగుల చెరువులో ఆక్రమణలు చేపట్టి క్రయ, విక్రయాలు జరిపే స్థాయికి చేరారు. మరి కొంత మంది వారి స్థలాల హద్దులు దాటి నాగుల చెరువులోకి వెళ్ళడమే గాక నేరుగా నాగుల చెరువుకే కన్నం ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుంది. అవసరమైతే రిజిష్టర్ స్థలాలు చెరువు ఆనుకొని ఉండడం వలన చెరువులో కూడా రిజిష్టర్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఆక్రమణలను అరికట్టేందుకు అవకాశాలు ఉంటాయని పేర్కొంటున్నారు.

బ్యాంక్‌సొమ్ము 72.23లక్షలు స్వాహా

ఇద్దరు ఆరెస్టు : డిఎస్‌పి వెంకశివారెడ్డి

ఒంటిమిట్ట మార్చి3 ప్రభాతవార్త :

ఒంటిమిట్టలోని యస్‌బిఐలో పని చేసే మెసెంజర్ లక్ష్మినారాయణ బ్యాంక్‌లో ఇతరుల ఖాతా నుంచి 72 లక్షల 23వేలు రూపాయలు స్వాహా చేసినట్లు కడప డియస్‌పి వెంకటశివారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సిఐ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నిందుతులను విలేకరుల ముందు

హాజరు పరిచారు. 2014నుంచి బ్యాంక్‌లోకాకి లక్ష్మినారాయణ మెసెంజర్‌గా పని చేస్తున్నారు. నారాయణ సొంత ఆవసరాలకు నిదులు వాడుకున్నారు. బ్యాంకుకు మెసం చేశారు. ఖాతాదారూలకు డిపాజిట్, విత్‌డ్రాలోను, కెవైసి లింక్‌చేసే నిదులు నిర్వహించేవారు. గతంలో ఒంటిమిట్ట ఎంపిడిఒగా పని చేసిన రెడ్డెయ్యనాయుడు బ్యాంక్ ఖాతాన ఎలింక్ చేయడానికి నారాయణను సంప్రదించగాఫోన్‌నెంబర్ తీసుకోని ఆయన నెంబర్ లింక్ చేయకుండా తనఫోన్ నెంబర్‌ను లింక్ చేసుకున్నడు. ఆయన ఖాతానుంచి 56 లక్షలు రూపాయలు తన ఖతాకు, తన స్నేహితుడైన మన్నెరు హరినాగేంద్రా ఆనే ఒంటిమిట్ట చెందిన ఆతని ఖాతాకు 12లక్షలు, క్రికెట్‌బెట్టింగ్ యాప్ కు ఖర్చు చేశారు. ఆలాగే సాలాబాద్ గ్రామానికి చెందినపేరూను లక్ష్మి 8.50 కోసరా జుపల్లికు చెందినశివకుమారి ఖాతా నుంచి 7లక్షలు, వారు ఫోన్‌లింక్ కోసం వచ్చినప్పుడు వారి ఫోన్ నెంబర్‌ను లింక్ చేయకుండా తన నెంబర్ లింక్ చేసి డబ్బును డ్రా చేశాడు. పిభ్రవరి 8 వతేదీన రెడ్డెయ్యనాయుడు బ్యాంక్‌కు వచ్చి ఖాతాను చూసుకోగా ఆందులో డబ్బులులేవు. వెంటనే బ్యాంక్ మేనేజర్‌కు, పోలీసులుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరుకు విచారణ చేశారు. నిందుతులను శుక్రవారం ఉదయం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ పురుసోత్తంరాజు, ఎఐ మదుసూదన్‌రావు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఎర్రచందనం తో సహా 4 వాహనాలు స్వాధీనం

పీలేరు, మార్చి 3 ప్రభాతవార్తః

సంచారదళ నిఘా అధికారి డీఏ కిరన్ ఆదేశాల మేరకు గురువారం రాత్ర అన్నమయ్య జిల్లా పింఛా, సుందుపల్లె పరిసర ప్రాంతాల నుంచి చెన్నైకి ఎర్రచందనం అక్రమ రవాణా చేయుచున్నారని అటవీక్షేత్రాధికారి వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం పీలేరు నుంచి తలపుల రోడ్డు మల్లెల క్రాసు వద్ద కాపుకాచి ఉండగా రాత్రి 8.30గంటలకు ఓ ద్విచక్రవాహం, కారు ముందు వెనుక రావడం గమనించి వాహనాలను ఆపడానికి ప్రయత్నించగా తమను చూసి వేగం పెంచి వరాహంను గుద్ది వాహనం వదిలి పారిపోయారు. ఏపీ03 ఏ 2176,, ఏపీ03 డబ్ల్యూ 3647 నెంబరు గల వాహనాలను తనిఖీచేయగా 7 ఎర్ర చందనం దుంగులు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే 3వ తేదీ ఉదయం పూతలపట్టు తేనెపల్లె టోల్ ప్లాజా సమీపంలో కాపుకాచి ఉండగా ఓ అనుమానిత వాహనం ఆపగా అందులో ఉన్న వ్యక్తి పారిపోగా వాహన డ్రైవరున పట్టుకోగా కాటమరాజు నటరాజన్ వేలూరుజిల్లా నడవలూరుగా గుర్తించాము. పారిపోయిన వ్యక్తి రామకష్ణగా

వాహనాలతో సహా ఎర్రచందనం మరియు నిందితుడిని స్వాధీనం చేసుకున్న దశ్యం

తెలిపారు. కేఏ03 ఏబీ 5725 నెంబరుగా గుర్తించాము. వాహనాన్ని తనిఖీచేయగా ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నాము. రెండు వామనాలలో 15 ఎర్రచందనం దుంగల బరువు 374 కేజీలు వాహనాలతో కలిసి రూ.22,00,000 రూపాయలుగా మతింపు వేశారు. పారిపోయిన వ్యక్తిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈదాడిలో సంచార నిఘా విభాగం సిబ్బంది ప్రతాప్, కుప్పస్వామి, ప్రభుతేజ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రులు, క్లినిక్‌లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

డిప్యూటి డిఎంహెచ్ఓ మధుసూదన్ రెడ్డి

రాయచోటి, మార్చి 3 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్ లు, లాబరేటరీలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని రాయచోటి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాయచోటి పట్టణంలోని డాక్టర్లు ప్రాక్టీస్ చేసే ఏరియాలలో స్ట్రీట్ వాక్ నిర్వహించి ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోకుండా నిర్వహించే ఆసుపత్రులు, క్లినిక్‌లను గుర్తించారు. 15 రోజుల లోపల నమోదు చేసుకోవాలని అలా చేసుకోని ఆసుపత్రుల పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటారని వారికి తెలిపారు. ఆసుపత్రులను నమోదు చేసుకోవాల్సిన వారు స్థానిక అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సంప్రదించాలని తెలిపారు. బట్టు వీధి, హరినాథ వీధి ,గాలివీడు రోడ్డు ,బ్రాహ్మణ వీధి ఏరియాలలోని పలు ఆసుపత్రులను క్లినిక్ లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొత్తపేట రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వశీం అక్రమ్, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు పాల్గొన్నారు.

జడ్జినంటూ భూకబ్జాలకు పాల్పడుతున్న కటిక సుబ్బలక్ష్మి నుంచి కాపాడండి

-జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి మండల బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి భార్య కటికల సుబ్బలక్ష్మి (50) తా ను జడ్జినంటూ అధికారులందరిని భయపెట్టి తమ భూమిని మామిడి తోటను అక్రమంగా కబ్జా చేయాలని చూస్తోందని ఆమె నుంచి తమకు రక్షణ కల్పించాలని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఒక బాధిత కుటుంబం నిరసన దీక్ష చేప ట్టింది.

ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. లక్కిరెడ్డిపల్లి మండలం బి.ఎర్రగుడి గ్రామంలో పాలెం మామిడిగారిపల్లి వద్ద గురిగుంజకుంట భారతీకి ఏ4.69 సెంట్లు భూమి కలదు. ఇందులో 2017లో 220 మామిడి చెట్లు ఉన్నాయి. ప్రస్తుతం చెట్లన్ని పూత పింజ దశలో ఉన్నాయని కటికల సుబ్బలక్ష్మి అనే మహిళ తాను తిరుపతిలో జడ్జిగా పనిచేస్తున్నానని ఈ భూమి తనదేనంటూ ధౌర్జన్యానికి పాల్పడి బాధిత కుటుంబనికి చెందిన 220 చెట్లను స్వాదీనం చేసుకోవాలని గత నెల రోజులుగా ప్రయత్నిస్తున్నదని కలెక్టర్‌కు పిర్యాదులో పేర్కొన్నారు. తిరుపతిలో జడ్జిగా ఉన్నానని లక్కిరెడ్డిపల్లి ఎమ్మార్వోకు, ఎస్ఐకు చివరికి అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు మాయమాటలు చెప్పి భారతీ భూమి సర్వే చేసి తనకు అప్పజెప్పాలని పట్టుబట్టింది. ఈమె మాటలు నమ్మిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ సైతం అధికారులను ఆదేశించి తక్షణం భూమిని సర్వే చేసి ఆమె చెప్పినట్లు చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా కటికల సుబ్బలక్ష్మీకి బ్రాహ్మణ గుడిలో ఉన్న బందువులను అందరిని పిలిపించి బాధిత కుటుంబంపై దౌర్జన్యానికి పాల్పడింది. బాధిత కుటుంబం శుక్రవారం ఉదయం 10 నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు దీక్షను చేపట్టిన అనంతరం కలెక్టర్ అందుబాటులో నిరసన డిఆర్‌వో కు వినతి పత్రం అందజేశారు.

పంచాయతి భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు

డిఎల్‌పిఒ నాగరాజు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త

పంచాయతి పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తప్పవని డిఎల్‌పిఒ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పంచాయతి కార్యాలయంలో ఉపసర్పంచ్ తోట శివసాయితో కలిసి పంచాయతి వేలం పాట యొక్క విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసే భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి, అనుమతులు తీసుకొన్నతర్వాతే పనులు ప్రారంభించాలన్నారు. అలాగే నేటినుంచి ఆన్‌లైన్ ద్వారానే భవన నిర్మాణాలకు అనుమతులు ఏర్పాటు చేస్తామని, అలాగే పేమెంట్ ద్వారా ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలని తెలిపారు. అనంతరం ఇప్పటి వరకు పంచాయతికి సంబంధించి షాపింగ్ కాంప్లెక్సులో 37 రూములు ఉండగా షాపుల యజమానులు 9.71 లక్షల రూపాయలు బకాయిలు చెల్లించాలని తెలిపారు. ఇందులో భాగంగా నేడు 1.20 లక్షల రూపాయలు బకాయిలు వసూలైనట్లు తెలియజేశారు. బకాయిలు ఉన్న షాపింగ్ కాంప్లెక్సు యజమానులు వెంటనే బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో తర్వాత జరిగే వేలం పాటలో అనర్హులుగా గుర్తింపబడుతారని ఆయన తెలిపారు. అదేవిధంగా పంచాయతి అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తకోడూరులో బిఫారం పట్టా కలిగినవారికే అనుమతులు

కోడూరు గ్రామ పంచాయతి కార్యాలయంలో వ్యాపారులతో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ నాగరాజు

ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపట్టినా, అవతవకలకు పాల్పడినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కొత్తబస్టాండు సమీపంలో సర్వేనంబరు 51లో కోట్లాది రూపాయలు విలువ చేసే పంచాయతికి సంబంధించిన భూమిని కొందరు ఆక్రమిస్తున్నట్లు విలేకరులు తమ దృష్టికి తీసుకురావడంతో తక్షణం స్పందించి సంబంధిత సర్వేయర్‌ను పిలిపించి పంచాయతి పరిధిలోని భూమిని యుద్ధప్రాతిపదికన గుర్తించి ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని సం బంధిత అధికారులకు ఆదేశించారు. నిబంధనలు ఆక్రమించి పంచాయతి పరిధిలోని భూమిని ఎవరైనా ఆక్రమిస్తే ఎంతటివారైనా శిక్షా అర్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఒ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ శివయ్య, ఇఒపిఆర్‌డి నాగార్జున, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు మరియు పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా పోలీస్‌లు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పోలీస్‌లను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ సంఘటన జరగకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పైన ఉక్కు పాదం మోపాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో 20 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రాజంపేటలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో రాజంపేట అర్బన్ సిఐ జరిపిన తనికీలలో రెండు వాహనాలు నుంచి 35 లక్షల రూపాయలను స్వాదీనం చేసుకోవడమయినందని, అదే విధంగా మన్నూరు సిఐ 2.70 లక్షల రూపాయలను స్వాదీనం చేసుకోవడం జరిగినట్లు ఆయన తెలిపారు. మద్యం నాటుసారా అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్‌లు ఎస్ఇబి సంయుక్తంగా 263 రైడ్స్ నిర్వహించి 160 కేసులు నమోదు చేసి 130 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 913 లీటర్‌ల నాటు సారా మరియు 2710 మద్యం పాకెట్స్ మరియు 15 వాహనాలను స్వాదీనం చేసుకుని 27500 లీటర్‌ల బెల్లం ఊటను నాశనం చేశారు.

709 లైసెన్స్ తుపాకులను స్వాదీనం చేసుకున్నారు. జిల్లాలో ఉన్న బోర్డర్ చెక్ పోస్టులను అదనంగా సాయుధ బలగాలతో పికెట్స్ మరియు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాటిని 24 గంటలూ షిఫ్ట్ పద్ధతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లాలో ఎవరూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడరాదని అలా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు.

మదనపల్లెలో యువకుడి దారుణహత్య

పెట్రోల్‌పోసి తగలపెట్టిన వైనం - గుర్తుపట్టలేనివిధంగా ఉన్న మృతదేహం

మదనపల్లెక్రైం, మార్చి 3 ప్రభాతవార్త:

ఓ యువకుడు శుక్రవారం దారుణహత్యకు గురయ్యాడు. ఈహత్య మదనపల్లెలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం కోళ్ళబైలు పంచాయితీ వాటర్‌ఫాల్స్ సమీపాన ఓ బండపై యువకుడు మృతదేహం పడి ఉండడాన్ని పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోలీసులు ఆరా తీయగా ఇటీవల కొందరు యువకులు గొడవలు పడినట్లు ఆ గొడవే హత్యకు దారి తీసిందా లేక ప్రేమ వ్యవహారమా అని పోలీసుల్లో అనుమానం వ్యక్తం అవుతొంది. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో మృతుడు ఎవరన్నది తెలియడం లేదు. ఎవరో గర్తు పట్టకుండా మృతదేహంపై పెట్రోల్‌పోసి తగలపెట్టారు. ఎక్కడైనా హత్యచేసి ఇక్కడ కాల్చారా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇటీవల కొందరు యువకులు వాటర్ పాల్స్ వద్ద ఓ యువతి కోసం ఘర్షణలు చేసుకొన్నట్లు స

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

రికార్డులు పరిశీలించి ఎస్ఐకి అభినందన

రామసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త:

రామసముద్రం మండలంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు పరిశీలించిన అనంతరం ఆయన ఎస్ఐ రవీంద్రబాబును అభినందించారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సరిహద్దులోని చెక్‌పోస్టు వద్ద నిఘాను పెంచాలని డిఎస్‌పి ఎస్ఐకి సూచించారు. కొత్తవ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక దృష్టి ఉంచి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారు గొలుసు బహూకరణ

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 3, ప్రభాతవార్త

శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నందు వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి ప్రొద్దుటూరులోని బంగారయ్య కొట్టాలు నివాసి అయిన గాజుల పల్లి పార్వతమ్మ 16 గ్రాముల 420 మిలిగ్రాములు బంగారు గొలుసు అమ్మవారికి బహుకరించారు. శివోహం అన్నప్రసాదం కమిటీ అధ్యక్షుడు ఆలయ మాజీ చైర్మెన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి కార్యవర్గ సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పించారు. శివోహం అన్నప్రసాదం కమిటీ ఆధ్వర్యములో ప్రతి సోమవారం జరిగే అన్న ప్రసాద వినియోగమునకు కూడా విరాళము ఇస్తానని హామీ ఇచారు. ఈ సందర్భముగా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సహాయ కమిషనర్ అయిన శంకర బాలాజీ వారిని అభినందించారు.

9మంది జూదరులు అరెస్టు

రూ.4,770లు స్వాధీనం

నిమ్మనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం ముష్టూరు పంచాయితీ దిగువపల్లెలో పేకాట ఆడుతున్న గోయిందుసింగ్, అమర్‌సింగ్, మదర్‌సింగ్, శంకర్‌సింగ్, మారుతిసింగ్, గంగాసింగ్, కళ్యాణసింగ్, ప్రదీఫ్‌సింగ్, గంగాసింగ్ వీరిని తన సిబ్బంది సాయంతో పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పాతిమాబీ తెలిపారు. వీరితో పాటు రూ.4.770లు స్వాధీనం చేసుకొన్నారు.

పోలింగ్ బూతులు తనిఖీ చేసిన ఆర్డీఓ

రామసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ పోలింగ్ బూతులను ఆర్డీఓ ఎంఎస్.మురళి తనికీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామసముద్రంలోని స్థానిక జడ్పిహైస్కూల్‌లో ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పగడ్బందీగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ దేవరాజ్, ఎస్ఐ రవీంద్రబాబు, ఎంపిడిఓ సురేష్‌బాబు, విఆర్‌ఓ జగదీష్‌లు తదితరులు ఉన్నారు.

కార్యకర్తలతో సమీక్షా సమావేశం

మైదుకూరు మార్చి 3, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా మైదుకూరు బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ల విషయాలన్నీ ప్రస్తావించడం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శివ నారాయణ, జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరవేటి హరికృష్ణ, మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాచనూరు సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, బిజెపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

మైదుకూరు మార్చి 3, ప్రభాతవార్త

మైదుకూరు 220 కెవి సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా మైదుకూరు, ఖాజీపేట, చాపాడు మండలాల్లో ఉదయం8:30 నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు మైదుకూరు, చాపాడు, ఖాజీపేట మండలాలలో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని మైదుకూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

బాధితురాలికి బ్యాగును అందజేసిన పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వస్త్రభారతి వద్ద శుక్రవారం ఆటోలో బ్యాగు పోగొట్టుకున్న మహిళకు బ్యాగును కనుగొని పోలీసులు అందజేశారు. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరుటౌన్‌కు చెందిన నూనె పార్వతి అనే మహిళ మరో నలుగురు ఆటోలో వస్త్ర భారతి వద్దకు షాపింగ్ కోసం ఆటోలో వచ్చారు. ఆటో దిగే సమయంలో బ్యాగును అందులో రూ.50వేలు నగదు ఉన్న బ్యాగును పార్వతి మరిచిపోయి వెళ్లింది. తేరుకొనేలోపే ఆటో మాయం కావడంతో టుటౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఐ కానిస్టేబుల్ బాబుకు విషయం తెలపగా ఆయన ఆటోను కనుగొని బ్యాగు, అందులోని రూ.50వేలు నగదు సీఐకి అందజేశారు. సీఐ బాధిరాలికి నగదు, బ్యాగును అందజేయడంతో బాధితురాలు సీఐ, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పది

– జిల్లా సమగ్ర పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కమలాపురం, మార్చి 3, ప్రభాతవార్త:

విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జిల్లా సమగ్ర పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ ఉన్న విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. ఈ సమాజంలో విద్యకు మించిన దనం మరొకటి లేదని అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం, ఆశయంతో చదువుపైన మనసు, దృష్టి నిమగ్నమై విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సీఎస్.జాఫర్ సాదిక్, ప్రిన్సిపల్ జి.తులసి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రానికి రూ.2 లక్షలు మంజూరు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వైసిపి నాయకులు, జిల్లా కోఆప్షన్‌మెంబర్ వైఎస్ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో కొత్తబజారులోని పోలీసుస్టేషన్ వెనుకబాగంలో ఉన్న పాడుబడిన అంగన్వాడి కేంద్రానికి వాటి మరమ్మతులకుగాను 2 లక్షల రూపాయలు మంజూరైనట్లు అన్వర్‌బాషా తెలిపారు. జడ్‌పి గ్రాంటు నుండి బాలా నగర్‌లో 4 లక్షల రూపాయల సిసి రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఈ పనులను ప్రారంభించనున్నట్లు అన్వర్‌బాషా తెలిపారు.

వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

వేంపల్లె, మార్చి 3, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటరు రహంతుల్లా, కోకన్వీనర్ దాదాపీర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వంటగ్యాస్ ధరను ఏకంగా రూ.50 పెంచడం దారుణం అన్నారు. అలాగే వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.350 పెంచడం గర్హనీయమన్నారు. 2014 ఎన్నికల్లో ప్రతి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బీజేపీ, మోదీ ప్రభుత్వం ఆనాటి నుండి నేటి వరకు కేవలం ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. పెంచిన వంటగ్యాస్‌తో పాటు డీజిల్, పెట్రోలు ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆప్ కార్యకర్తలు మౌలాలి, పీర్‌బాషా, హిదాయత్‌ల పాల్గొన్నారు.

భేటీ బచావో.. భేటీ పడావో అవగాహన ర్యాలీ

పులివెందుల, మార్చి 3, ప్రభాతవార్త :

పులివెందులలో భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమంపై శుక్రవారం పులివెందులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వరస్వామి గుడి నుండి పాతబస్టాండు వరకు డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలను బతకనిద్దాం.. ఆడపిల్లలను ఎదగనిద్దాం.. ఆడపిల్లలను చదవనిద్దాం లాంటి నినాదాలు చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేష్, సతీష్‌కుమార్ ఎంపీహెచ్‌ఈవో, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, బాషా, డేటా ఎంట్రీ ఆపరేటరు సుబ్బారెడ్డి, డిప్యూటి పారా మెడికల్ అధికారి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

పుల ంపేట, మార్చి 3 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం అనంతయ్యగారిపల్లె మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్‌ను మండల విద్యాశాఖ అధికారి రంగనాథయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థులతో ఇంగ్లీషు చదవడం, మాట్లాడటం, వర్క్‌బుక్ పరిశీలించడం విషయాలపై విద్యార్థులతో ఆయన ప్రశ్నిస్తూ మాట్లాడారు. ఎండిఎం రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరీక్షించి విద్యార్థులతో కలిసి భోంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రానికి రూ.2 లక్షలు మంజూరు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని వైసిపి నాయకులు, జిల్లా కోఆప్షన్‌మెంబర్ వైఎస్ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో కొత్తబజారులోని పోలీసుస్టేషన్ వెనుకబాగంలో ఉన్న పాడుబడిన అంగన్వాడి కేంద్రానికి వాటి మరమ్మతులకుగాను 2 లక్షల రూపాయలు మంజూరైనట్లు అన్వర్‌బాషా తెలిపారు. జడ్‌పి గ్రాంటు నుండి బాలా నగర్‌లో 4 లక్షల రూపాయల సిసి రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఈ పనులను ప్రారంభించనున్నట్లు అన్వర్‌బాషా తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో పోటా పోటీ

నందలూరు, మార్చి 3 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని రైల్వే కేంద్రంలో ఉన్న రైల్వే ఇనిస్టిట్యూట్‌కు జరిగే ఎన్నికల నేపథ్యంలో మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ సంఘ ఉద్యోగులు ప్రచారం పోటా పోటీగా చేస్తూ ఓట్లు ఉన్న తోటి ఉద్యోగులతో సమీకరణాలు ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఇందులో మొత్తం 335 ఓట్లు ఉన్నాయి. ఈనెల 5వ తేదీ ఓటింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటలకు ఉంటుందన్నారు. యూనియన్ తరపున సెక్రటరిగా కె.విశ్వనాథ్, సంఘ్ తరపున సెక్రటరి పిఇకె మూర్తి బరిలో ఉన్నారు.

విద్యార్థుల్లో మేధా సంపత్తి పెరగాలి

– జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజ్

సిద్దవటం, మార్చి 3, ప్రభాతవార్త:

సిద్దవటం ఎగువపేట బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీ సాయి హైస్కూలు నందు సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫేర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల మేధా సంపత్తి పెరుగుతుందని విద్యార్థులు చిన్న పిల్లలు వారి ప్రతిభను కనబరుస్తూ సైన్స్ కిట్లు తయారు చేయడంలో మెదడుకు ఎక్కువ పని పెట్టారని చాలా అద్భుతంగా సైన్స్ టీచర్లు విద్యార్థులకు విద్యలో సైన్స్ పట్ల అవగాహన కల్పించేట్లుగా చేశారని తదను గుణంగానే సైన్స్ ఫేర్ కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకరయ్య మాట్లాడుతూ సమాజంలో ఏ ఏ మార్పులు జరుగుతున్నాయో సైన్స్ ఫేర్ కార్యక్రమంలో విద్యార్థులు కళ్లకు కట్టినట్లుగా చూపించారని సైన్స్ పట్ల చక్కని అవగాహన ఉందని విద్యార్థులను అభినందించారు. సాయి స్కూలు ప్రత్యేక గుర్తింపు, క్రమశిక్షణతో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుతున్నారని కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రేవతీదేవి, ఉపాధ్యాయులు రాజేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కెఓఆర్ఎంలో ప్రాంగణ నియామకాలు

కడప మార్చి 3, ప్రభాతవార్త

నగరం లోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నా చివరి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ జరిగింది. బెంగళూర్ కు చెందిన సంస్థ నిర్వహించిన ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో ఎస్ సోహబ్ ఆలి, ఎన్ లక్ష్మి ప్రసన్న, వై మౌనిక, పి గంగసేఖర్,ఎస్ శ్రీ రమణి లుబెంపిక అయ్యారని ప్లేస్ మెంట్ సెల్ ఆఫీసర్ తెలిపారు. ఎంపికైన విధ్యార్థులు ట్రైనింగ్ తీసుకొని మంచి కంపెనీలలో స్థిరపడాలని కళాశాల సెక్రె టరీ లిఖిత రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

– డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె బాలికల కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా బాలికలకు లింగ వివక్షత, బేటీ బచావో బేటీ పడావో, బాలికల్లో రక్తహీనతపై డాక్టర్ నిరంజన్ కుమార్‌రెడ్డి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రక్తహీనత లేకుండా మంచి పోషకాహారం, ఆకు కూరలు, పండ్లు, గుడ్లు, ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలన్నారు. కార్యక్రమంలో డా.మునికుమార్, ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, ప్రిన్సిపల్ సుమలత, సీహెచ్ఓ సిమ్రాన్, కీర్తి, ఏఎన్ఎం కవిత, కల్తీ జా, ఎంపీహెచ్ఏ కృష్ణ నాయక్, రామలక్ష్మి, రసూల్ బీ, విజయ్‌కుమారి పాల్గొన్నారు.

7 నుంచి జమాల్‌వలీ ఉరుసు ఉత్సవాలు

దువ్వూరు, మార్చి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో వెలసిన శ్రీజమాల్ వలీ ఉరుసు ఉత్సవాలు ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దైవభక్తి గల పుర జనులందరికీ తెలియ జేయడం ఏమనగా 1883లో జమాల్ వలీ అనే రుషి ఇక్కడ తపస్సు చేసి పరలోకమైరి. వారి జీవిత కాలంలో ఎన్నో అద్భుత మహిమలు కలిగి ఉండ డం వల్ల ఈ ఉరుసు ఉత్సవాలకు అధిక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా 7వ తేదీ గంధం, 8న ఉరుసు, 9న జీయారత్ ఉరుసు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7వ తేదీన బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5 వేలు బహుమతులుంటాయన్నారు. సత్యహరిశ్చంద్ర, చింతామణి నాటకాలుంటాయన్నారు. 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు దర్గాకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

పశువులకు గాలికుంటు నివారణా టీకాలు

దువ్వూరు, మార్చి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి ఈనెల చివరి వరకు అన్ని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి డా.ఫణీంద్రారెడ్డి తెలిపారు. వేసవిలో గాలికుంటు రాకుండా ముందు జాగ్రత్తగా ఈ టీకాలు వేస్తామని పశువులు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

నేడు అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

దువ్వూరు, మార్చి 3, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం 6వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లింగం పట్టాభిరామయ్య తెలిపారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అమ్మవారికి గణపతి పూజ, రుద్రాభిషేకం, మంగళహారతి, మంత్ర పుష్పం కార్యక్రమాలుంటాయన్నారు. ఆర్యవైశ్య సభ్యులందరూ ఈ వార్షికోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

వాల్మీకిపురం, మార్చి 3 ప్రభాతవార్తః

ఎమ్మెల్సీ ఎన్నికలను దష్టిలో పెట్టుకుని పట్టణ శివారు ప్రాంతంలోని ఇరానీ కాలనీలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున అన్నమయ్య జిల్లా రాయచోటి డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు కార్డెన్ సెర్చు నిర్వహించారు ఈకార్డెన్‌సెర్చులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. తదుపరి ఆప్రాంతాల్లో రెండు ద్విచక్ర వామనాలను సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో సీఐ నాగేంద్ర, వాల్మీకిపురం, గుర్రకొండ, కలకడ, కేవి.పల్లె మండలాల ఎస్సైలు బిందు మాధవి, దిలీప్, లోకేష్, టి స్వామి పోలీసులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ సీతారాములవారి కళ్యాణం

వాల్మీకిపురం, మార్చి 3 ప్రభాతవార్తః

తితిదే ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పట్టాభి రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్ష త్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేదపండితులు మంత్రో చ్చారణల మధ్య కన్నుల పండుగగాశ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో సుప్రభాతవసేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి స్వామివారికి అర్చన, పంచామతాభిషేకం, తోమాలసేవ, కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. విశేషాలంకరణలో ముస్తాయిన శ్రీసీతారాములవారిని మంగళవాయిద్యాలు నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో అధిరోహింపచేసి స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ ఆర్జితసేవకు హాజరైన దంపతులకు స్వామివారి వస్త్రాలు, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తితిదే అధికారులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను కాపాడుకోవాలి

వాల్మీకిపురం, మార్చి 3 ప్రభాతవార్తః

అంతరించిపోతున్న వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్తానిక జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం పురస్కరించుకుని జనవిజ్ఞానవేదిక అధ్వర్యం లో పట్టణంలోని గుట్టకింద ప్రాంం, మదనపల్లె రోడ్డు, పింగాలి ఫ్యాక్టరీ ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ప్రభుచరన్ మాట్లాడుతూ అంతరించిపోతున్న మొక్కలను, వన్య ప్రాణులను రక్షించుకోవడం కోసం మనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. మనం పీల్చేగాలి, ఉపయోగించే శక్తి వంటి ఇతర ప్రయోజనాలకోసం మొక్కలు జంతువులుపై ఆధారపడి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులుపాల్గొన్నారు.

మత్స్యకారులు రుణాలను సద్వినియోగం చేసుకోండి

పీలేరు, మార్చి 3 ప్రభాతవార్తః

ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా మత్స్యశాఖ అధికారి మోహనకష్ణ అన్నారు. శుక్రవారం పీలేరు వారపుసంతలో మత్స్యకారులకు నూతనంగా నిర్మించిన రూములకు డ్రిప్ ద్వారా పారదర్శకంగా కేటాయించారు. ప్రభుత్వం రూ.45 శాతం రాయితీతో 9.72 లక్షలు అందించడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, ఆనంద్, ఉదయ్, సచిన్, వెంకటస్వామి, నరసింహులు పాల్గొన్నారు.

పెరిగిన వంటగ్యాస్ ధరను తగ్గించాలి : సిపిఎం

పోరుమామిళ్ల రూరల్ మార్చి 3, ప్రభాతవార్త

స్థానిక పోరుమామిళ్ల లోని అంబేద్కర్ విగ్రహము దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ ధర పెంపులపై ధర్నా, నిరసనలుగా కట్టెలు పోయి పెట్టి అన్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్.భైరవ ప్రసాద్ మాట్లాడుతూ పెంచినధలలను తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా పోరు ఆగదని నాయకులకు హెచ్చరించారు. పెంచిన గ్యాస్ ధరలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శషేక్ గౌసియాబేగం, మండల అధ్యక్షురాలు వరలక్ష్మమ్మ కేవీపీఎస్ మండల నాయకులు కొసులూరు రవి , పార్టీ సభ్యులు మేరి,వీరయ్య ఆవాజ్ మండల్ నాయకులు మాబు, మహబూబ్ పీరా తదితరులు పాల్గొన్నారు.

వెంకటరాజుపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు అంతరాయం : ఎఈ చలపతి

చిట్వేలి, మార్చి 3 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని వెంకటరాజుపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్ 2 గంటల వరకు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు ఉన్నందువల్ల విద్యుత్తు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్తుశాఖ అధికారి చలపతి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని సదరు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

5న ఎన్జీవో రాష్ట్ర నాయకుల రాక

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 3, ప్రభాతవార్త

మార్చి 5వ తేదీ ఆదివారము స్థానిక ఎన్జీఓ హోమ్ నందు ఉద్యోగుల సమస్యల మీద మాట్లాడడానికి రాష్ట్ర ఏపి ఎన్జీఓ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్ష, కార్య దర్సులు బి.శ్రీనివాసులు, సెక్రెటరీ డి.రవికుమార్ మరియు అన్ని తాలూకా అధ్యక్ష, కార్యదర్సులు వస్తున్నట్లు ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి సెక్రటరీ రామసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీఓ హోమ్‌లో ఆఫీసు రూము ను కొత్తగా మార్పు చేసిన సందర్భముగా రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ద్వార ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, కావున ఉద్యోగులు అందరిని ఆహ్వానిస్తున్నామన్నారు. ఆదివారము ఉదయం 9..00 గంటలకు శివాలయము రోడ్ లోని శ్రీకృష్ణ దేవాలయం దగ్గరికి తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

యువగళం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

పీలేరు, మార్చి 3 ప్రభాతవార్తః

ఆదివారం పీలేరులోని చిత్తూరు మార్గంలోని భాస్కర ఐటీఐ కళాశాల ఎదురుగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యం లో తెదేపా యువనాయకులు నారా లోకేష్ యువగళం బహిరంగ సభను, పాదయాత్రను విజయవంతం చేయాలని మండల తెదేపా ఎస్సీ సెల్ సీనియర్ దళిత నాయకులు సుబ్బయ్య ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రామచంద్ర పిలుపు నిచ

నూతన నటీ నటులకు ఆహ్వానం

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

ఓపెన్‌మైండ్స్ అండ్ సెవెన్‌హిల్స్ ప్రొడెక్షన్ ద్వారా నిర్మితమవుతున్న రావణ కాష్ట చిత్రంలో నటించడానికి నూతన నటీ, నటులకు ఆహ్వానం పలుకుతున్నట్లు దర్శకులు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5న ఆదివారం పట్టణంలో దేశాయ్ లాడ్జి నందు నటీ నటుల ఎంపిక జరుగుతుందన్నారు. చైల్డ్ ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్టు, లైట్ బాయిస్స్, ఎడి టర్స్ అంశాల్లో నూతన అవకాశం కల్పించడం జరుగుతుదన్నారు. కార్యక్రమంలో కోడైరెక్టర్ శివాజి, సదావంశీ, యాక్టర్ ఉమేష్‌కుమార్, గౌస్‌బాషా, ఉదయ్ కుమార్, లోకేష్, విజయ్ పాల్గొన్నారు.

పంచాయతీ ఆదాయం రూ.12లక్షలు

నిమ్మనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె గ్రామ పంచాయితీ ఈ ఏడాదికిగానూ రూ.12లక్షలు ఆదాయం లభించింది. ఇందులో వారపుసంత ద్వారా రూ.6.35 లక్షలు, బస్టాండు దినసరి మార్కెట్‌ద్వారా రూ.1.21లక్షలు, షామింగ్ కాంప్లెక్స్ ద్వారా ఆదాయం లభించినట్లు గ్రామ కార్యదర్శి గిరిధర్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లీలామాధవి, సర్పంచ్ పాపులమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిమ్మనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

మండల ఎంపిడిఓ కార్యాలయంలో కార్మికుల సమస్యలపై వ్యవసాయ కూలి జిల్లా జాయింట్ సెక్రటరీ శోభ ఓ వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో మండలంలో ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని పంచాయితీ పరిధి నుంచి ఎంపిడిఓ పరిధిలోకి కార్మికులను తేవాలని, వేతన బకాయిలు చెల్లించాలని కనీస వేతనం రోజుకు రూ.850లు అందజేయాలని, ప్రతి కార్మికునికి భీమా రూ.10 లక్షలు చెల్లించాలని, ప్రతి ఏడాది రెండు జతల యూనిఫామ్స్ పంపిణీ చేయాలని, మరమ్మత్తుల్లో ఉన్న చెత్త తరలించే వాహనాలకు మరమ్మత్తులు చేయించాలని ఆమె వినతిపత్రంలో కోరారు. ఎంపిడిఓతో పాటు కలెక్టర్, ముఖ్య మంత్రికి వినతిపత్రాలు పంపామన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల వార్షికోత్సవం

రామసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త :

మండలంలోని ఊలపాడు పంచాయితీ దిన్నిపల్లె సమీపాన ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలు వైద్యాధికారిని లీలా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవతరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన, సూచనలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి శిల్ప జాహ్నవి తల్లిదండ్రులను సన్మానించారు. ప్రతి విద్యార్థి బాగా చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మెన్ రత్నకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత దిశగా భోదన

కలికిరి, మార్చి 3 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని చదివేవాండ్ల పల్లె, ఇందిరమ్మ కాలనీల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయిన ప్రకాష్ ప్రత్యేక చొరవ చూపిస్తూ విద్యాభోదన చేస్తున్నాడు. మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌కు సాయంత్రం వేళ 7గంటల నుంచి 8.30గంటల వరకు ఉచితంగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు పలు రకాలుగా విధ్యాబోధన చేస్తున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పాఠశాలల సమయాల్లో విధులు నిర్వహిస్తూ తిరిగి సాయంత్రం సమయాన హాస్టల్‌కు వెళ్ళి విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నాడు. ఈ సందర్భంగా ప్రభాతవార్త ఉపాధ్యాయులు ప్రకాష్ ను పలకరించగా ప్రభుత్వ పాఠశాలల్ల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే తమ ఆశయంగా తీసుకొని విద్యాబోధన చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో వార్డెన్లు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

రాజంపేట పార్లమెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్

కలికిరి, మార్చి 3 ప్రభాతవార్త :

పీలేరు నియోజకవర్గంలో ఈనెల 4,5,6 తేదీలలో నారాలోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర కార్య క్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని రాజంపేట పార్ల మెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు చంద్రశేఖర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ అధిక సంఖ్యలో యువకులు, మహిళలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొంటున్నారు. నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మంది యువకులు యువనేత నారాలోకేష్ వెంట నడిచే విధంగా ప్రణాళికలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ యువగళం పాదయాత్రకు యవకులను తీసుకురావడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లయ్య, కలికిరి మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.

ముదివేడులో జగనన్న స్వచ్ఛసంకల్ప

కురబలకోట, మార్చి 3 ప్రభాతవార్త :

కురబలకోట మండలం ముదివేడు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న స్వచ్ఛా సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదివేడులోని బస్టాండు, మసీదు వీధి, సంతవీధి, మిషన్‌వీది, మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూడికనుతోడెసిబిలతో తొలగించి గ్రామ శివార్లకు ట్రాక్టర్ల ద్వారా తరలించారు. వీధుల్లో చెత్తాచెదారాన్ని సైతం పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సెక్రటరీ రామప్ప మాట్లాడతూ గృహిణులు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారాన్ని వేయకుండా గ్రామ పంచాయితీ ద్వారా పంపిణి చేసిన చెత్తబుట్టలను ఉపయోగించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మురికికాలువల్లో బ్లీచింగ్, పెనాయిల్‌ను దుర్వాసన రాకుండా చల్లారు. కార్యక్రమంలో ముదివేడు గ్రామ సర్పంచ్ సెహనాజ్ బేగం, రాయల్స్ బ్రదర్స్ అంజాద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

– అండగా ఉంటామని ఎస్పీ భరోసా

కడప క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనా రోగ్యంతో మృతి చెందిన పి.హరికృష్ణ (హెచ్‌జీ 189)కుటుంబానికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. హరికృష్ణ తల్లి పి.అన్నపూర్ణమ్మకు ఎస్పీ ఆర్థిక సాయంతో పాటు రూ.10వేలు ఫ్లాగ్ ఫండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి ఎన్.జ్యోతి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, జూని యర్ అసిస్టెంట్ మహ జబీన్ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

రాయచోటి రూరల్, మార్చి 3, ప్రభాతవార్త:

శ్రీరామచంద్రుడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో గల శ్రీరామాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాం ప్రసాద్ శర్మ, ప్రభాకర్ శర్మల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి విశేష అభిషేకాలు, గణపతి, నవగ్రహ, లక్ష్మీనారాయణ హోమాలు నిర్వహిం చారు. అనంతరం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని దాతలు బండ్రెడ్డి ఓబుల్ రెడ్డి, చంద్రకళ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణోత్స వాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, పీరయ్య, వెంకట సుబ్బారెడ్డి, సానిపాయ రెడ్డయ్య, బసిరెడ్డి, హరినాథరెడ్డి, మల్లికార్జున దంపతులు పాల్గొన్నారు.

నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ : ఏడీఎంహెచ్‌వో

కడప ఏడురోడ్లు, మార్చి 3, ప్రభాతవార్త:

బరువు తక్కువగా పుట్టిన నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.ఖాదర్‌వలీ అన్నారు. అగాడి కట్టకింద హరిజనవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని విశ్వభారతి స్కూలు వద్ద ఉన్న వీధుల్లో శుక్రవారం ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువులను పరిశీలించారు. ఒక శిశువు ఉండాల్సిన బరువు కంటే ఒక కేజీ వంద గ్రాములు తక్కువ ఉండడంతో డా.ఖాదర్ వలీ గమనించారు. సాధారణంగా అప్పుడే పుట్టిన శిశువు 2 కేజీల 500 గ్రాములు ఉండాలని తెలిపారు. నవజాత శిశువులు బరువు, ఆరోగ్య సమస్యలపై పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు అరుణ, శివకుమారి, ఆశా వర్కర్లు శైలజ, షాహిదా పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన బంగారురెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో 22వ వార్డు వైసిపి ఇన్చార్జి ఇదాయత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైన సందర్భంలో ప్రజల దాహం తీర్చాలని ఆకాక్షతో పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారం భించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా వార్డు వైసిపి ఇన్చార్జి హిదాయత్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ షేక్ కమల్ భాష మైనార్టీ నాయకులు వడ్ల దాదా పీర్ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి రెండవ వార్డ్ యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామునివిగ్రహప్రతిష్ట

పెద్దమండ్యం మార్చి 3 ప్రభాతవార్త

పెద్దమండ్యం మండలంలోని కలిచెర్ల ఎర్రసానివారిపల్లెలోఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి హాజరయ్యారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. విగ్రహప్రతిష్టను స్వాములవారు వివిధ రకాల పూల మాలలతో కలసపూజ అభిషేకాలతో విగ్రహప్రతిష్ట గావించారు. భక్తులు ప్రజలు విశేషంగా పాల్గొని రాములవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రజ లకు ఉచిత భోజనాలను ఏర్పాటు చేశారు. కార య్రమంలో ఎంపిపి పూర్ణ చంద్రికా రమేష్, జడ్పీటీసి పీరమ్మ, సర్పంచ్‌లు విశ్వనాధ, బాషా, కంటి విశ్వనాధ, ఎంపిటీసి రవితేజ, కేశవ, జయరాం, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, వైసీపి కార్యకర్తలు, నాయకులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మదనపల్లెలో ఈనెల 8,9వ తేదీల్లో చేపట్టే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ఎ.మస్తాన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలోని పుంగనూరు నియోజకవర్గంలో శుక్రవారం నుంచి లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభిం చడం జరిగిందన్నారు. పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలు పూర్తి కాగానే మదనపల్లె నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు,మైనార్టీ ముస్లిం సోదరులు యువగళం పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. యువగళం పాద యాత్రతో పార్టీ మరింత బలపడి 2024 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై కేసు నమోదు చేయాలి

సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

పేద రైతుల భూముల్లో అక్రమంగా మట్టితవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న యజమానులపై కేసు నమోదు చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు క్రిష్ణప్ప, శ్రీనివాసులు మాట్లాడుతూ బసినికొండ గ్రామ పంచాయితీ సాయికొండ ప్రాంతంలో రైతుల అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. మట్టి తవ్వకాలకు సహకరిస్తున్న విఆర్ఓపైన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మట్టి అక్రమ తవ్వకాల్లో రెవెన్యూ అధికారులకు పెద్దఎత్తున ముడుపులు అందుతున్నాయని ఆరోపించారు. ముస్లిం మైనార్టీ రైతులకు మట్టి తవ్వకాల వల్ల అన్యాయం జరుగుతుందన్నారు. అక్రమ మట్టి వ్యాపారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళి, ప్రభాకర్‌రెడ్డి, షఫి, ఫిరోజ్, జైనాబీ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి పోటీతత్వం అలవర్చుకోవాలి

నిమ్మనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి పోటీతత్వం అలవర్చుకొని సక్రమంగా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని జడ్పిటిసి ప్రమీళమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూరిబా పాఠశాలలో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎంఈఓ రాజగోపాల్, ప్రిన్సిపాల్ మునివెంకటమ్మ, పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ర్యాగింగ్ భూతానికి బలైన మెడికో కుటుంబాన్ని ఆదుకోవాలి

- అపుస్మా కమిటీ జిల్లా జనరల్ సెక్రటరి తలారి రత్నం

బద్వేలు అర్బన్, మార్చి 03 ప్రభాతవార్త :

తెలంగాణ మెడికో విద్యార్థిణి ప్రీతిబాయిని ర్యాగింగ్ పేరుతో మానసికంగా వేధించి చంపడం హేయమైన చర్యఅని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అపుస్మా కమిటీ జనరల్ సెక్రటరి తలారి రత్నం అన్నారు. శుక్రవారం వార్త విలేకరితో వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కళాశాలలు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆలవాలంగా ఉండాలని, ర్యాగింగ్ పేరుతో విద్యార్థులు వేధింపులకు పాల్పడడం దారుణమన్నారు. ర్యాగింగ్ పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలను తీసుకొని ఆ కుటుంబానికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. ర్యాగింగ్ భూతానికి బలైన మెడికో విద్యార్థి ప్రీతి కుటుంబానికి రూ.10 కోట్లు పరిహారం అందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

రైతుల కోసం పనిచేయాలి : - ఎంఏవో

బద్వేలు రూరల్, మార్చి 03 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రైతులు తమ ఇ-కేవైసి పంట నమోదు కార్యక్రమాలను మన మందరం రైతుల కోసం ప్రభుత్వం ప్రతి పంచాయతీకి రైతులకు అందుబాటులో ఉండాలని రైతు భరోసా కేంద్రాలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఉన్నటువంటి అధికారులు మరియు సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల కోసం పని చేయాలని ఎంఏవో చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం స్థానిక రాజుపాళెం, తిప్పనపల్లె, కొంగలవీడుతో పాటు పలు అర్బన్ ఆర్బీకేలలో స్వయంగా పరిశీలించి స్థానిక సిబ్బందికి పలు సూచనలు అందించడంతో పాటు రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల కోసమే పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రంలో పనిచేసే ఆర్బీకే మిత్రల ద్వారా రైతులకు ఉపయోగపడే పనులన్నిటిని ఉపయోగించుకొని బద్వేలు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తెలియజేశారు. అంతే కాకుండా రైతులకు అవసరమయే య ఎరువులను పలు రకాల ప్రభుత్వ పథకాలను దగ్గర ఉండి సహాయ సహ కారాలు అందించాలని రైతు భరోసా కేంద్ర సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు ఆయా గ్రామ వ్యవ సాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన జగన్‌రాజు

రాజంపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో లోకేష్‌వెంట వాసు, జగన్‌రాజు

యువగళం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శుక్రవారం రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత జగన్‌రాజు శుక్రవారం కలిశారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల వద్ద లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి లోకేష్ పాదయాత్ర రానున్న నేపథ్యంలో జగన్‌రాజు కలిశారు. కొద్దిసేపు లోకేష్‌తో మాట్లాడారు. జగన్‌రాజుతో పాటు రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరి అధ్యక్షులు పోలి శివకుమార్, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ హరి, ఇంకా పలువురు నేతలు కలిశారు.

సాయినాథ్‌శర్మ అనుచరులపై వరుస దాడులు

కమలాపురం, మార్చి 3, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దచెప్పలి గ్రామంలో మహబూబ్ బాషా అనే వ్యక్తికి చెందిన కూరగాయల దుకాణాన్ని గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు. మహబూబ్ బాషా టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్‌శర్మ అనుచరుడు కావడంతో జీవనోపాధి కోసం సాయినాథ్ శర్మ తన సొంత స్థలంలో ఎటువంటి అద్దె వసూలు చేయకుండా స్వయంగా దుకాణానికి ఆర్థిక సాయం అందించారు. మహబూబ్ బాషా దుకాణం గతంలో కూడా మూడుసార్లు దుండగులు దగ్ధం చేశారు. ప్రతీ సారి సాయినాథ్‌శర్మ ఆర్థికం గా ఆదుకుంటూ దుకాణాన్ని తిరిగి ఏర్పాటు చేయిస్తూ వచ్చారు. శుక్రవారం పెద్ద చెప్పలిలో దగ్ధమైన కూరగాయల దుకాణాన్ని ఆయన పరిశీలించి మహబూబ్ బాషాకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ సాయినాథ్‌శర్మకు అభిమానిగా ఉండడంతోనే పదే పదే ఇలలా చేస్తున్నారని వాపోయారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

కమలాపురం, మార్చి 3, ప్రభాతవార్త:

మండలంలోని సి.గోపులాపురం గ్రామంలో పరివార దేవతా సమేత పట్టాభి రామచంద్ర స్వామి వారి పంచమ వార్షికోత్సవ కల్యాణ మహో త్సవం గ్రామస్థులు అంరగంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూజా కార్యక్రమాలు, కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కల్యా ణాన్ని గ్రామస్థులంతా హాజరై భక్తి భావంతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. 10 గంటల సమయంలో పాలపండ్ల ఎద్దుల బండ లాగుడు పోటీలను గ్రామస్థులు ప్రారంభించారు. మధ్యాహ్నం చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలందరికీ గ్రామస్థులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి గ్రామోత్స వం వైభవంగా నిర్వహించారు.

సమయపాలనతోనే లక్ష్య సాధన

జమ్మలమడుగు, మార్చి 3, ప్రభాతవార్త:

ప్రొగ్రెసివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ అనిషియేటీవ్ (ఎన్‌జీవో) ఆధ్వర్యంలో జమ్మలమడుగులోని జాన్స్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు టైం మేనేజ్ మెంట్ (సమయపాలన) పైన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రీసోర్స్ పర్సన్లు విద్యార్థులకు సమయాన్ని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించు కోవడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాలను ఎలా చేరుకోగలుగుతారు, సమ యాన్ని వ్యర్థం చేసే పనులను ఏ విధంగా దూరంగా ఉంచాలి, ప్రాధాన్యత క్రమంలో పనులను చేయడం అనే అలవాటును ఏ విధంగా అలవరుచుకోవాలి ఎటువంటి రంగంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. స్కూలు కరస్పాండెంట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎటు వంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎనజీవో వారికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. పవి ఎన్‌జీవో ఫౌండర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

పెండ్లిమర్రి, మార్చి 3, ప్రభాతవార్త:

స్థానిక అంకాలమ్మ చెట్టు కింద టీ స్టాల్ యజమాని కర్నాటి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలంలో ఎంతో ఉదార స్వభావంతో చన్నీళ్లు, మజ్జిగ ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని కొద్దిమంది ప్రజలు చెప్పుకొచ్చారు. కార్యక్రమానికి సహకరించిన టీ స్టాల్ యజమాని లక్ష్మి రెడ్డిని, నాగ మల్లారెడ్డి, నారాయణరెడ్డి, కొండారెడ్డిని స్థానికులు ప్రశంసించారు.

శనగల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

జమ్మలమడుగు, మార్చి 3, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఎల్.తిరుపాల్‌రెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేయాలని సంబంధింత సిబ్బందిని ఆదేశించారు. రైతులు దగ్గరుండి ఎక్కువ డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 38వేల ఎకరాల్లో శనగ సాగు చేశా రన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఓబులేసు, ఆర్‌బీకే సిబ్బంది వలక్ష్మీ, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు పరికరాలు పంపిణీ

జమ్మలమడుగు, మార్చి 3, ప్రభాతవార్త:

భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్లు, సీపీ చైర్లు, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. సమగ్ర శిక్ష విద్యా శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో పరిపూర

ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

పాఠశాలను తకస్మిక తనిఖీ చేసిన డిఈవో

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డిఈవో దేవరాజు.

బద్వేలు అర్బన్, మార్చి 03 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజు అన్నారు. శుక్రవారం బద్వేలు మండల పరిధిలోని చెన్నకేశంపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో దేవరాజు మట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరగబోవు 10వ తరగతి పరీక్షల సంసిద్ధతకు మరియు యాక్షన్ ప్లాన్ గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ పరీక్షలంటే భయపడవద్దని, ఆడుతూ పాడుతూ చదవాలని, ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా చదివి విద్యార్థులందరూ 10వ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులందరికీ ప్రేరణ కల్పించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి వారు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఎంఈవో కార్యాలయం ముందు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటుచేసిన సమావేశంలో 10వ తరగతి యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రణాళికాబద్ధంగా 10వ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని వారు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపవరం ఎంఈవో చెన్నయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.సుబ్బారెడ్డి, చిన్నకేశంపల్లె ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, సుజాతతో పాటు పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడికి అదనపు బాధ్యతలు హర్షణీయం

ఓబులవారిపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:

ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పినందుకు కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల సమతా సైనిక్ దళ్ నాయకులు చౌడవరం సుబ్బనరసయ్య ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. సఫాయి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ బాధ్యతలను అప్పగిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రవిచంద్ర రాజపత్రం విడుదల చేయడంతో దళిత నాయకులు, సమతా సైనిక్ దళ్ నాయకులు హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. వీటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం మానువల్ స్కావెంజర్స్, పునరావాస చట్టం-2013 ప్రకారం మానువెల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించడం, వారి పునరావాస చట్టం 2013 సెక్షన్ 32లోని సబ్ సెక్షన్ 1 ద్వారా అందిబడిన అధికారాలను అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల అదనపు కమిషన్ బాధ్యతలు అప్పగించారన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్‌దల్ నాయకులు రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

తప్పు ఒకరిది శిక్ష మరొకరికి

ఖాజీపేట మార్చి 3, ప్రభాతవార్త

గత ఆదివారం సాంఘిక సంక్షేమ హాస్టల్ పదవ తరగతి విద్యార్థి ఈతకు వెళ్లి మృతి చెందాడు. విద్యార్థి తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు హాస్టల్ ముందు ధర్నా చేయడంతో సాంఘిక సంక్షేమ హాస్టల్ ఉన్నతాధికారులు విచారణ చేసి తగు న్యాయం చేస్తామని మృతి చెందిన విద్యార్థి తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే గత ఆదివారం 10వ తరగతి విద్యార్థి హాస్టల్ సమీపంలో ఉన్న బావికి ఈతకు వెళ్లి మృతి చెందాడు ఈ విషయంలో హాస్టల్ వార్డెన్ రామలింగేశ్వర్ రెడ్డి నీ సస్పెండ్ చేసినట్టు తెలుస్తుంది ఈ సాంఘిక సంక్షేమ హాస్టల్లో ముగ్గురు వార్డెన్‌లు ఉన్నారు అయితే రామలింగేశ్వర్ రెడ్డి మాత్రం అకాడమిక్ పర్యవేక్షణ చూసుకుంటాడని మిగిలిన ఇద్దరు వార్డెన్లు వంట పర్యవేక్షణ మిగిలిన విషయాలు చూసు కుంటారు రామలింగేశ్వర్ రెడ్డి డ్యూటీ ఆరోజు సాయంత్రం ఆరు గంటల నుండి ఉదయం ఏడు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంది అయితే ఈ వ్యవహారాన్ని రామ లింగేశ్వర్ రెడ్డి మీద బదలా యించి విద్యార్థి మృతికి కారణమైనట్టు బలి పశువు చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విచారణాధి కారి మిగిలిన సిబ్బందికి సంబంధంలేదన్నట్లు ఒక్క రామలింగేశ్వర్ రెడ్డిని పూర్తి భాద్యున్ని చేసి సస్పెండ్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి విచారణ నిష్పక్షపాతంగా జరిపి చర్యలు తీసు కోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ ఉన్నత అధికారులను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా దురుసుగా ప్రవర్తించడం జరిగింది

వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

రాయచోటి రూరల్, మార్చి 3, ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్ పర్సన్ పోలంరెడ్డి విజయమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీ రమణారెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహుకాల పూజ విశిష్టతను భక్తులకు వివరించి ఆలయానికి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వీరభద్ర స్వామి దేవాలయం ద్వారా అన్నదానం చేశారు.

సేవలకు నోచుకోని హజ్ హౌస్

కడప ఏడురోడ్లు, మార్చి 3, ప్రభాతవార్త:

హజ్ హౌస్ నిర్మా ణా న్ని పూర్తి చేసుకొని నాలుగేళ్లు అవుతున్నా హజ్ యాత్రికు లకు సేవలందించేందుకు ఉనికిలోకి రాకపోవడానికి కేవలం సంబంధిత అధికారుల నిర్లక్ష్య ధోరణే ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఒక పవిత్ర స్థానంగా భావించే హజ్ హౌస్ అధికారులు చొరవ చూపని కారణంగా నేడు పాపపు పనులకు అడ్డాగా మారింది. కరోనా కాలంలో క్వారన్‌టైన్‌గా మారింది. కడప యంత్రాంగం తరువాత అటు వైపు తిరిగి చూడకుండా పోవడం, తగిన రక్షణను ఏర్పాటు చేయక పోవడంతో హజ్ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన మసీదు, వజూఖాన నిరుపయోగంగా మారాయి. ముస్లిం సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు అన్నీ ఆందోళలు చేసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కరోనా కాలంలో ఏర్పా టు చేసిన బెడ్లు, కుర్చీలు, వైద్య పరికరాలు నాశనమవుతున్నా అధికారులు జాగ్రత్తలు తీసు కోకపోవడం అక్కడ కాపలాదారులు లేక పోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు ఆసరా దొరికినట్లయింది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి హజ్‌హౌస్ పవిత్రతను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వన్యప్రాణి సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

-జీవావరణ సమతుల్యతను వన్యప్రాణులను సంరక్షిద్దాం

సంబేపల్లి.మార్చి03 ప్రభాతవార్త

వన్యప్రాణి సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుల మడితాటి నరసింహారెడ్డి అన్నారు. పాఠశాలలో శుక్రవారం ఉదయం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ వన్య ప్రాణులు, మొక్కలు మనుగడతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. లక్షలాది మంది తమ జీవనోపాధికి ఆర్థిక అవసరాలకు ప్రకృతి పై ఆధారపడుతున్నారన్నారు. వన్యప్రాణులు మనకు ఆహారం, ఇందనం ఔషధాలు, గృహపుకరణాలు, వస్త్రాలు, వినోదం మొదలయినవి అందిస్తున్నాయన్నారు. వన్య జీవులను సంరక్షించడానికి అడవులను నరకడం, వేటాడటం, నిప్పు పెట్టడం పోడు వ్యవసాయం వంటి కార్యకలాపాలను ఆపాలన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా వన్యప్రాణులు సంరక్షణ కోసం భాగస్వామ్యాలు అనే ఇతి వృత్తాన్ని నిర్ణయించారన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులు వన్యప్రాణుల ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 65 జీవ జాతులు ముప్పు వాటిల్లిన జాతులుగా గుర్తించబడ్డాయన్నారు. అందులో 22 మొక్కజాతులు, 19 పక్షి జాతులు, 10 క్షీరదాలు, 12 చేప జాతులు, రెండు సరిసృపాలు జాతులు ఉన్నాయన్నారు. మనం వీటిని సంరక్షించకపోతే సమీప భవిష్యత్తులో ఇవి మనకు కనిపించవన్నారు. అనంతరం విద్యార్థులుతో వన్యప్రాణి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. వన్య ప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

తెదేపావి అసత్య ఆరోపణలు

కడప కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త:

ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇదేం కర్మ కార్యక్రమంలోనూ, ఆయన తనయుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో జగన్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జడ్పీటీసీ మెంబర్ నరేన్ రామాంజనేయులురెడ్డి మండిపడ్డారు. శుక్రవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులను విస్మరించిందని, యువకులకు వసతి దీవెన నిలిపేస్తోందని, మహిళలకు మేలు జరగలేదని లోకేష్ తన పాదయాత్రలో ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. లోకేష్ స్థాయికి మించి మాట్లాడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అన్ని రకాలుగా మేలు చేస్తోందని పేర్కొన్నారు. యువకులు, మహిళలకు సహకార ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ పి.బాలయ్య, నాయకులు ఐస్‌క్రీం రవి, శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డు సమావేశం

బద్వేలు రూరల్, మార్చి 03 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజుపాళెం గ్రామంలో వ్యవసాయ అధికారుల మహతి గ్రామ వ్యవసాయ సలహా బోర్డు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పంటలు వేయగానే రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు చేసుకోవాలని, అలాగే ఎవరు ఏ పంట వేశారనే పూర్తి వివరాలు ఆర్బీకే కేంద్రాల వద్ద వివరించి తమ పూర్తి వివరాలను ఆర్బీకే కేంద్రాలలో వివరించి ఎరువులను ఇండెంట్ పెట్టి తెప్పిస్తామని తెలిపారు. ఇంకా పంటలపై ఏవైనా సమస్యలు ఉంటే ఆర్బీకే కేంద్రాల వద్ద, వ్యవసాయ కార్యాలయం వద్ద సంప్రదించి తమ సమస్యలను వివరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులకు గానీ, సంబంధిత శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వచ్చి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా పరిష్కార మార్గాలు చూపుతారని గ్రామ వ్యవసాయ అధికారి లెక్కల మహతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రైతులతో పాటు ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల జీవితంలో కీలకదశ

చిట్వేలి, మార్చి 3 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థికి పదో తరగతి జీవితంలో కీలకమైన దశ అని జిల్లా సాంఘిక సంక్షేమశాఖఅధికారి జాకీర్‌హుస్సేన్ ఈ మేరకు శుక్రవారం చిట్వేలి సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వతసిగృహంలో చిట్వేలి, కోడూరు పరిధిలోని పదో తరగతి చదువుతున్న హాస్టల్‌విద్యార్థులకు 'ప్రేరణ తరగతులను' ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పదో తరగతి అనేది మొదటి మెట్టు అని, అలాగే పరీక్షా కాలం తక్కువ వ్యవధి ఉన్నందువల్ల ప్రణాళిక బద్ధంగా చదివి అందరూ ఉత్తీర్ణులు కావాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కోడూరు తాలుకా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసమూర్తి పాల్గొని విలువైన సూచనలు, సలహాలు పిల్లలకు అందించారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, సాంఘిక వసతిగృహ అధికారులు బి.హైమావతి, తిరుపతిరెడ్డి, కిరణ్ కుమారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గణితం ఎబిఎన్ ప్రసాద్, హిందీ నవీన్‌కుమార్, ఇంగ్లీషు కరుణమ్మ, భౌతిక శాస్త్రం యుగంధర్, సాంఘిక శాస్త్రం గోపిలు పాల్గొని తమ సబ్జెక్టుల యందు ఉన్నటువంటి మెళుకువలను విద్యార్థులకు తెలియజేశారు.

ఎస్ఆర్ఐటీలో బీఐఎం టెక్నాలజీపై వర్క్‌షాప్

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ 3, 4 సంవత్సరాల విద్యార్థులకు ఫిబ్రవరి 27 నుంచి మార్చి 3 వరకు 5 రోజుల పాటు హైదరాబాదుకు చెందిన సివిల్ నిపుణులతో బీఐఎం టెక్నాలజీ (బిల్డింగ్ ఇన్‌ఫర్‌మేషన్ మాడలింగ్) అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. వర్క్‌షాప్‌లో భాగంగా నిపుణులు విద్యార్థులకు, భవన నిర్మాణానికి అయ్యే వ్యయం ఎలా తగ్గించు కోవాలి, నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సైట్ కొలాబిరేషన్ ఎలా అభివృద్ధి చేసుకోవాలి, బిల్డింగ్ అండ్ ప్లానింగ్‌కు సంబంధించిన అత్యాధునిక టెక్నాలజీని గురించిన పలు వివరాలను తెలిపారు. సివిల్ హెచ్ఓడీ సురేష్‌బాబు మాట్లాడుతూ వర్క్‌షాప్ ద్వారా తెలుసుకున్న పలు అంశాలు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు దక్కించుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి కోరారు. ఇందులో సివిల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో రాముడు

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారాలోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో పాల్గొన్నారు. లోకేష్‌బాబుకు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో పులిచెర్ల మండలంలో జరుగుతున్న పాదయాత్రలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న యువ నేత రితీష్ రెడ్డి. వృషభాలతో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం.

బద్వేలు, మార్చి 03 ప్రభాతవార్త :

పట్టణంలోని నందిపల్లె గ్రామంలో శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఫిబ్రవరి 27వ తేదీన మొదలైన మహోత్సవ కార్యక్రమాలు నేటితో ముగిశాయి. మొదటి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. హోమాలు, అర్చనలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా కార్యక్రమాలు చేపట్టి చివరి రోజు శుక్రవారం వృషభాలతో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు, యువనేత రితీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాలుగవ బహుమతి రూ.10 వేలుగా నిర్ణయించి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి యువ నేత రితీష్ రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కేవీకే 11వ శాస్త్రీయ సలహామండలి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

పీలేరు, మార్చి 3 ప్రభాతవార్త :

మండలంలోని కలికిరిలో కేవీకే ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రీయ సలహా మండలి సమావేశం జరిగిందని కేవీకే సమన్వయకర్త డాక్టర్ పాండురంగ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో కేవీకే ఆధ్వర్యంలో రైతులకు అందించిన సేవలు, వివిధ శిక్షణ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు గురించి వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు రైతుల పొలాల్లో చేపట్టు నటువంటి ప్రదర్శన ప్రథమశ్రేణి క్షేత్రాల ఫలితాలను వివరించారు. ఈ కార్య క్రమంలోప్రాంతీయ వ్యవసాయ పరిశోధక సహ సంచాలకులు డాక్టర్ సీ.రమణ విశాలాక్షి, , సురేంద్ర, రాఘవేంద్ర, అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి ఉద్యాన అధికారి ఇతర శాఖలవారు రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు సునీత, డాక్టర్ దేవకి, హేమలత, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

6 ఎర్రచందనం దుంగలు, ఒక కారు స్వాధీనం

-ఇద్దరు తమిళ కూలీలు అరెస్ట్

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం రాయవరం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు ఎర్రచందనం కూలీలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 90వేల రూపాయలు విలువచేసే 6 ఎర్ర చందనం దుంగలను ఒక కారును స్వాదీనం చేసుకున్నట్లు సానిపాయి అటవీశాఖ అధికారి పీరయ్య తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో డిఆర్‌వో రమేష్ బాబు, ఎఫ్‌బీవోలు లక్ష్మీప్రసన్న, అంజనా స్వాతి, లీలహరి, సాయి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఆదర్శపాఠశాలలో డా.వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం నిర్వహణ

చిన్నమండెం.మార్చి03 ప్రభాతవార్త

స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం డా.వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేంద్రియానాం నయనం ప్రదానం అని ప్రిన్సిపల్ రమేష్ పేర్కొన్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉచితంగా ప్రముఖ కంటి వైద్య నిపుణులు సరేష్ బృందంతో కంటి పరీక్షలు నిర్వహించారు. నేత్ర సంబంద లోపాలు ఉన్నవారిని గుర్తించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ సకాలంలో నేత్ర సంబంద లోపాలు ఉన్నవారికి ప్రభుత్వమే ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తుందని సత్వరంగా చికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పివో నవీన్‌కుమార్, ఏఎన్ఎం వి.బేబి, కె.భారతి, ఉపాధ్యాయులు, ఆశావర్కర్‌లు, తల్లిద ండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డీస్ కాలనీ రామాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

రాయచోటి.మార్చి03 ప్రభాతవార్త

శ్రీరామచంద్రుడి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురష్కరించుకుని గురువారం రాత్రి రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో గల శ్రీరామాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాంప్రసాద్ శర్మ, ప్రభాకర్ శర్మల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి విశేష అభిషేకాలు, గణపతి, నవగ్రహ, లక్ష్మీ నారాయణ హోమాలు నిర్వహించారు. అనంతరం పునర్వసు నక్షత్రం పురష్కరించుకుని దాతలు బంద్రెడ్డిఓబుల్‌రెడ్డి, చంద్రకళ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజలతో పాటు కళ్యాణోత్సవానికి హాజరయిన భక్తులు అన్నదానం చేశారు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలు, హోమాలతో పాటు కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తాదులు విరివిగా విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి సభ్యులు లయన్ కె.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, పీరయ్య, వెంకటసుబ్బారెడ్డి, సానిపాయి రెడ్డెయ్య, బసిరెడ్డి, హరినాథరెడ్డి, మల్లికార్జున దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్

మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి

పులివెందుల రూరల్, మార్చి 3, ప్రభాతవార్త :

పులివెందులలోని న్యాక్ శిక్షణ కేంద్రాన్ని రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పెంచల ప్రసాద్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి తనిఖీ చేశారు. అంతేకాకుండా శిక్షణ కేంద్రంలోని ప్రతి శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ట్రైనీలతో శిక్షణ జరిగే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణ తరువాత ఉపాధి అవకాశాల గురించి ట్రైనీస్‌కి వివరించారు. కొత్తగా ప్రారంభించిన సోలార్ ఇంజినీరింగ్ శిక్షణ తరగతులు, ప్రాక్టికల్ ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాకుండా డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇన్‌ఛార్జి చెన్నకేశవులు, న్యాక్ సిబ్బంది ఉదయ్‌కుమార్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు మేడా విజయశేఖర్‌రెడ్డి చేయూత

నందలూరు, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఉన్న ప్రహరీగోడ వర్షాలకు దెబ్బతిన్న విషయాన్ని అధికారులకు, అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక ఏమి చేయాలోనన్న సమయంలో గతనెలలో సిటిజన్ అసోసియేషన్ కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. దానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మేడా విజయశేఖర్‌రెడ్డి గ్రౌండ్ పరిస్థితి చూసి ఆశ్చర్యపోయారు. ఈ క్రీడామైదానంకు తన వంతుగా ఏమైనా సహకారం అందిస్తానని చెప్పారు. అప్పుడు గ్రౌండ్ యూత్ లీడర్ పల్లె గ్రీష్మంత్‌రెడ్డి గ్రౌండ్ ప్రహరీగోడ నిర్మాణానికి సహాయం అందించాలని ఆయనను కోరారు. అందులో భాగంగా నేడు మేడా విజయశేఖర్‌రెడ్డి, పసుపులేటి